క్లుప్తంగా

ఎస్‌ఐకి సన్మానం



ఎస్‌ఐ మహేందర్‌నాథ్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు, నాయకులు

అర్వపల్లి: అర్వపల్లి నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఇందనూరి మహేందర్‌నాథ్‌ను బుధవారం వివిధ సంఘాలు, పార్టీల నాయకులు, ఉద్యోగులు సన్మానించారు. సన్మానించిన వారిలో రెంటాల కరుణకుమార్, గొల్లబోయిన అక్కులు, ఎల్లం కొమిరెల్లి, కోమటి సోమయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతికి పలువురి సంతాపం



నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వీరప్రసాద్, వివిధ పార్టీల నాయకులు

అర్వపల్లి: మండలంలోని సీతారాంపురానికి చెందిన బందెల చినరాములు బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మృతదేహాన్ని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో బందెల అర్వపల్లి, బైరబోయిన రామలింగయ్య, అరిగె వెంకన్న, వీరయ్య, సుంకరి వెంకన్న, కుర్రె రమేష్, బందెల వెంకన్న, అంకిరెడ్డి ప్రశాంత్, రవీందర్‌నాయక్, సందీప్, నరేష్, సాయి, లక్ష్మణ్ ఉన్నారు.

సూర్యక్షేత్రం సందర్శన



పూజల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అర్వపల్లి: రాష్ట్రంలోని తొలి సూర్యక్షేత్రమైన జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని బుధవారం సూర్యాపేటకు చెందిన పలు విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. సూర్య క్షేత్రం సన్నిధిలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, ఉపాధ్యాయులు, క్షేత్ర అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



గోరెంట్లలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల: పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని మద్దిరాల తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చిలుక శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



తాటిపాములలో పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీపీ స్నేహలత

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తిరుమలగిరి ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. బుధవారం తాటిపాములలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేష్‌చారి, ఎంపీటీసీ సభ్యులు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోదావరి జలాలు విడుదల

అర్వపల్లి: యాసంగి సీజన్‌కు గాను జిల్లాకు గోదావరి జలాలను మూడో విడతగా వారబందీ విధానంలో బుధవారం పునరుద్ధరించారు. తొలుత 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ నీటిని మరింత పెంచనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఈనెల 14 వరకు వారబందీ విధానంలో జిల్లాకు జలాలు రానున్నట్లు చెప్పారు. ఈ 1000 క్యూసెక్కుల నీటిని 69,70,71 మూడు డిస్ట్రిబ్యూటరీలకు వదులుతున్నట్లు వారు పేర్కొన్నారు.

పల్లెల పరిశుభ్రతే లక్ష్యంగా..

- అన్ని గ్రామాల్లో మొదలైన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్
- 15వ తేదీ వరకు కొనసాగనున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు
- తొలి రోజు రోడ్లు, వీధులను శుభ్రం చేసిన పంచాయతీల సిబ్బంది



తాటిపాములలో పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ స్నేహలత, ప్రత్యేకాధికారి మారయ్య

తిరుమలగిరి (తుంగతుర్తి): గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావించింది. దీనిలో భాగంగా ప్రతి పల్లెనూ పరిశుభ్రంగా మార్చాలనే లక్ష్యంతో బుధవారం నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల(స్పెషల్ శానిటేషన్ డ్రైవ్)కు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాలు ఈ నెల 15 వరకు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించింది. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తవడంతో ఈ నెల 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు నిర్ణయించింది. కార్యక్రమంలో యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో గ్రామాల్లో ప్రత్యేకాధికారుల నేతృత్వంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

సమస్యలు గుర్తించి పరిష్కరించేలా..

నియోజకవర్గంలో 174 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. మొదటి రోజు ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి సమస్యలన్నింటిని గుర్తించారు. రోజువారీగా కార్యాచరణ రూపొందించి వారం రోజుల్లోనే వాటిని పరిష్కరించనున్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు ప్రజలందరికి సురక్షితమైన తాగునీటి సరఫరా చేయాలని, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. చివరి రోజు పండుగ వాతావరణంలో ముగింపు కార్యక్రమాలు జరపాలని, పనితీరు ఆధారంగా మండలాల వారీగా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేసి ప్రశంసాపత్రాలను అందించనున్నారు.

చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాలు ఇవే..

గ్రామాల్లో రోజూ రోడ్లు శుభ్రం చేసి డ్రెయినేజీల్లో పూడిక తీయాలి. కాలువల్లో మురికి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. వీధుల్లో రోడ్లపై గుంతలను పూడ్చి వేయాలి. పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్, బస్ షెల్టర్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయాలి. ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో నీటిని తొలగించాలి. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, భవనాలను కూల్చివేయాలి. నిరుపయోగంగా ఉన్న బావులు, బోర్లను పూడ్చి వేయాలి. మురికి కాల్వల్లో, నీళ్లు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నియంత్రణకు ఆయిల్‌బాల్స్ వేయాలి. శుక్రవారం డ్రై డేగా పాటించి ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలి.

పకడ్బందీగా నిర్వహించాలి

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను అధికారులు, స్థానిక యువత, మహిళల భాగస్వామ్యంతో కలిసి పకడ్బందీగా నిర్వహించాలి. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌లో సూచించిన ప్రకారం రోజువారీ పనులు తప్పకుండా చేపట్టాలి.

–ఉమేష్‌చారి, ఎంపీడీఓ, తిరుమలగిరి మండలం

ప్రజాసేవ చేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు



జాజిరెడ్డిగూడెంలో పంచాయతీ మాజీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న మొరిశెట్టి ఉపేందర్

అర్వపల్లి: ప్రజాప్రతినిధిగా ఎన్నికై నిరంతరం ప్రజాసేవ చేసిన వారికి ఎల్లప్పుడూ ప్రజల్లో గుర్తింపు ఉంటుందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ మాజీ పాలకవర్గాన్ని బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, మాజీ వార్డు సభ్యులు గోగుల మమత, చింతల దీపికసురేష్, సీహెచ్. యాగానందం, కమటం రాజు, కార్యదర్శి నెహ్రూనాయక్, కొప్పుల సోమిరెడ్డి, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, నాగరాజు, వీరసోములు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

‘చామల’కే ఎంపీ టికెట్ కేటాయించాలి

నూతనకల్: వచ్చే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కేటాయించాలని యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మరికంటి నవీన్‌కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కిరణ్‌కుమార్‌రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన వెంట రవి, మహేష్, మధు ఉన్నారు.

రోడ్డుభద్రతా నిబంధనలు పాటించాలి



అర్వపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ మహేందర్‌నాథ్



పెన్‌పహాడ్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రవీందర్



మద్దిరాలలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ మధునాయుడు

అర్వపల్లి: వాహనదారులు రోడ్డుభద్రతా నిబంధనలను పాటించి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని అర్వపల్లి ఎస్‌ఐ ఇందనూరి మహేందర్‌నాథ్ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం అర్వపల్లిలోని వైజంక్షన్‌లో వాహనదారులు, వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రనర్సయ్య, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్‌గౌడ్, బైరబోయిన మహరాజు, మేకల సత్యనారాయణ, రాములు, ఖాజ, అబ్బులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

పెన్‌పహాడ్: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని ఎస్‌ఐ రవీందర్ అన్నారు. బుధవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఆటోకు అన్ని అనుమతి పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకే ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్తగా వాహనాలు నడపాలి

మద్దిరాల: రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనదారులు తమ వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఎస్‌ఐ మధునాయుడు అన్నారు. బుధవారం మద్దిరాల మండల కేంద్రంలో రోడ్డు భద్రతా వాత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో వాహనదారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్ చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

నాగారం: భువనగిరి ఎంపీ టికెట్ చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కే వలీ కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పార్టీ కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఎంపీ టికెట్ కేటాయించాలని విన్నవించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు అక్బర్‌పాష, సైదులు, రడాహుస్సేన్, అక్బర్, బాషా, బుడెన్, సలీం, జాన్, సయ్యద్, ఫరీద్, బడే సాబ్ తదితరులు ఉన్నారు.

20 నుంచి బ్రహ్మోత్సవాలు



శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయం



ఆలయం ఆవరణలో నిర్మించిన సీసీ రోడ్డు

- సిద్ధమవుతున్న అర్వపల్లి యోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయం
- మార్చి 8 వరకు కొనసాగనున్న వేడుకలు

అర్వపల్లి: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని యోగానందలక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 20 నుంచి మార్చి 8 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే మొదలయ్యాయి. కాగా ఈసారి దేవాలయ నూతన పాలకవర్గం నియామకం జరుగలేదు. అయినప్పటికీ దేవాదాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కాకుండా ఆలయం ముందు, వెనక భాగం, పరిసరాలలో సూర్యాపేటకు చెందిన కాంట్రాక్టర్ మొరిశెట్టి లక్షాది సీసీ నిర్మాణ పనులు చేపట్టారు. గతంలో మాదిరిగానే బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

రోజువారీ కార్యక్రమాలు ఇవే..

యోగానందలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 20 నుంచి తొలి మూడు రోజులు స్వామి అధ్యయనోత్సవాలు జరుగుతాయి. 23న ధ్వజారోహణం, 24న కల్యాణోత్సవం, 25న గరుడోత్సవం, 26న రథోత్సవం, 27న చక్రతీర్థం, పూర్ణాహుతి, 28న పాన్నోత్సవం, 29న హనుమంత సేవ, మార్చి1న హంసవాహన సేవ, 2న ధ్వజవాహన సేవ, 3న శేషవాహన సేవ, 4న దేవరాజ సేవ, 5న పారువేట, 6న దొంగలదోపు ఉత్సవం, 7న డోలోత్సవం, 8న స్వామి ఉత్సవమూర్తులను జాజిరెడ్డిగూడెం దేవాలయానికి ఊరేగింపుగా తీసుకెళ్తారని ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలి రావాలని కోరుతున్నారు.

కోతులతో హడల్



ఆత్మకూర్ మండల ప్రజలు కోతులతో హడలెత్తిపోతున్నారు. అన్ని గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని, పంటలను సైతం ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. - ఆత్మకూర్(ఎస్)

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



తుంగతుర్తిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



నూతనకల్ : చిల్పకుంట్లలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

తుంగతుర్తి: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో అనేకమంది ఉపాధి అవకాశాలను, ఉద్యోగాలను కోల్పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వల్ల ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం మతం, ఆలయాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టి తిరిగి అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, రమేష్, దేవా, సతీష్, సుందర్, వెంకన్న, మల్లయ్య, సోమయ్య, నాగేష్ పాల్గొన్నారు.

నూతనకల్: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని చిల్పకుంట్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో బంద్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బొజ్జ శ్రీను, గజ్జెల కృష్ణారెడ్డి, కూసు సైదులు, పులుసు ప్రహ్లాద, కట్టా నర్సిరెడ్డి, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, జటంగి లింగయ్య, తొట్ల లింగయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి పంచాయతీ కార్యదర్శిగా శ్రావణి



కార్యదర్శి శ్రావణిని సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి: అర్వపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా టి.శ్రావణి నియమితులయ్యారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమె చివ్వెంల మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ కార్యదర్శిగా పనిచేస్తున్న మాగి నాగయ్య జాజిరెడ్డిగూడేనికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బైరబోయిన మహరాజుతోపాటు పలువురు నూతన కార్యదర్శిని కలిసి పూలబొకే అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో కనుకు రేణుక, మామిడి స్వరాజ్యం, శ్రీను, వేముల మంగ, బింగి శ్రీకాంత్, కొమారి మల్లయ్య తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ ఎంపీడీఓగా వెంకటాచారి బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు చేపట్టిన వెంకటాచారి

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ ఎంపీడీఓగా వెంకటాచారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేస్తున్న సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్ తిరిగి స్థానంలోకి వెళ్లారు. పాలకవీడు ఎంపీడీఓగా డిప్యుటేషన్‌పై వెళ్లిన వెంకటాచారి తిరిగి ఇక్కడకు వచ్చారు.

మోడల్ స్కూల్ దరఖాస్తుల గడువు పొడిగింపు

నాగారం: మోడల్ స్కూళ్లలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల గడువును ప్రభుత్వం ఈనెల 22 వరకు పొడిగించిందని పసునూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 7న ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అర్వపల్లి: కుంచమర్తిలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ రేణుక, అధికారులు

సూర్యాపేట రూరల్: గ్రామాల్లోని వీధులు, రోడ్లపై చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని టేకుమట్ల, ఎర్కారం గ్రామాల్లో మురుగు కాల్వలు శుభ్రం చేసి మాట్లాడారు. అదే విధంగా తాళ్లఖమ్మంపహాడ్ గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలి

అర్వపల్లి: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. బుధవారం కుంచమర్తి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, కార్యదర్శి దేవులపల్లి నవీన్‌రెడ్డి, ఏఎన్‌ఎం నాగరాణి, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, భాగ్యమ్మ, వీరస్వామి, లక్ష్మారెడ్డి, ధనకొండ సింహాద్రి, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగునకు కృషిచేయాలి

నూతనకల్: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెన్‌పహాడ్: పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీఓ, అనంతారం గ్రామ ప్రత్యేక అధికారి నరేష్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో మురికి కాల్వలను పరిశీలించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పెన్‌పహాడ్: అనంతారంలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి నరేష్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుమలగిరి ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. బుధవారం మండలంలో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా తొండ, తాటిపాముల గ్రామాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మారయ్య, కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

మద్దిరాల: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మద్దిరాల తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి అమీన్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని గోరెంట్ల గ్రామంలో ఆయన పర్యటించి పలు వీధులను ఆయన పరిశీలించి మాట్లాడారు. డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నూతనకల్ : అల్లునూరులో బురద గుంతను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రాములు నాయక్



సూర్యాపేట రూరల్ : తాళ్లఖమ్మంపహాడ్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ



మద్దిరాల : గోరెంట్లలో వీధులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి అమీన్‌సింగ్ తదితరులు

30 పడకల ఆస్పత్రులుగా మార్చాలి



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల, మోతె : మునగాల, మోతె మండలాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆయా మండల కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆస్పత్రులుగా మార్చాలని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల నాయకులతోపాటు మోతె ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి కోరారు. కోదాడలో పర్యటిస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు బుధవారం వారు ఎమ్మెల్యే పద్మావతితో కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్ చేస్తే మునగాలలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి తోపాటు సూర్యాపేట-ఖమ్మం రహదారి మీదుగా ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మంత్రికి వారు వివరించారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా సర్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, ఎంపీపీ ఎలక బిందు, కాంగ్రెస్ నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, కొప్పుల జైపాల్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కొమ్ము ఈదారావు, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, వేనేపల్లి వీరబాబు, మోతె మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.